విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 18, జనవరి 2024

ఐసిడిఎస్, ప్రాజెక్ట్ కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్వాడీలు

ఉరవకొండ, రాయదుర్గంలో ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని బుధవారం అంగన్వాడీలు ముట్టడించి నిరసన తెలిపారు. ప్రాజెక్టు కార్యాలయంలో పనిచేస్తున్న అంగన్వాడీ సిబ్బంది మొత్తం ఈ నిరసన ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీ సిబ్బంది న్యాయమైన సమస్యల కోసం సమ్మె చేస్తుంటే ప్రభుత్వం ద్వారా సిడిపిఓ కార్యాలయం నుంచి అంగన్వాడీ ఉద్యోగులను అవమానపరిచే విధంగా విధులను, బాధ్యతలు విస్మరించి ఉద్యోగ బాధ్యతను నిర్వర్తించడం లేదని ఆరోపణలు చేస్తూ నోటీసులు ఇవ్వడం జరిగిందని, దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. తాము ప్రభుత్వానికి తెలియజేసి సమ్మెకు వెళ్లామని తమ న్యాయమైన సమస్యల కోసం మాత్రమే తాము పోరాటం నిర్వహిస్తున్నామని తెలిపారు. సమ్మెకు వెళ్లకముందు పూర్తిస్థాయి ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడం జరిగిందని నోటీసులకు కౌంటర్‌గా వారు మరో లేఖను రాసి సంతకాలు చేసి ప్రాజెక్ట్ కార్యాలయంలో సిబ్బందికి అందజేశారు. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని. కనీస వేతన చట్టం అమలు చేయాలని, తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించేంతవరకు కూడా సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు.ఆందోళనకు సిపిఐ నాయకులు చెన్నారాయుడు, సీపీఎం పార్టీ నాయకులు మధుసూదన్ రంగారెడ్డి సంఘీభావం తెలిపారు.

నోటీసులకు బదిలీ సమాధానం

విశాలాంధ్ర–రాయదుర్గం రూరల్: అంగన్వాడి వర్కర్ల సమ్మె 37వ రోజుకు చేరుకున్న తరుణంలో అంగన్వాడి వర్కర్ల అధ్యక్షురాలు రాధమ్మ, ఏఐటీయూసీ నాయకులు మల్లికార్జున, బంగి శివ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎస్మా ప్రయోగించి అంగ న్వాడీ వర్కర్ల సమ్మెను నిర్వీర్యం చేసే ఆలోచన ప్రభుత్వం మానుకోవాలని హెచ్చరించారు. ఎస్మా చట్టం ప్రయోగించి ప్రతి ఒక్కరికి మూడు నోటీసులు పంపించడం దారుణమన్నారు. రిజిస్టర్ పోస్టు ద్వారా ఒకటి, అంగన్వాడి సెంటరుకు ఒకటి, ఐసిడిఎస్ కార్యాలయానికి ఒక్కటి ఇలా పంపించడానికి మేమేం తప్పు చేశామని వారు నిలదీశారు.

పాలక ప్రభుత్వాలతో చేనేతలకు అన్యాయం...

చేనేత రంగం జిల్లా ప్రధాన కార్యదర్శి పామిశెట్టి గోవిందు

సమావేశంలో మాట్లాడుతున్న జాఫర్ ..

విశాలాంధ్ర–అనంతపురం అర్బన్: జిల్లాకేంద్రంలోని లలిత కళ పరిషత్ లో చేనేత రంగం నిర్మాణ మహాసభ నిర్వహించారు. ఈ సభకు చేనేత రంగం జిల్లా ప్రధాన కార్యదర్శి పామిశెట్టి గోవిందు అధ్యక్షత వహించగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణ మూర్తి, జిల్లా కార్యదర్శి జాఫర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాఫర్, రాజారెడ్డి సంయుక్తంగా మట్లాడుతూ జిల్లాలో జిల్లాస్థాయి చేనేత నిర్మాణ మహాసభ జరుపుకుంటున్నామంటే ఒకటి వ్యవసాయం తర్వాత ప్రధానమైన రెండవ వృత్తిగాచేనేత రంగం కొనసాగుతుందన్నారు. కులాలకతీతంగా చేసేటటువంటి వృత్తుల్లో వ్యవసాయ, చేనేత రంగాలు ప్రధానమైనవి అన్నారు. ఒక చేనేత రంగంలో మాత్రం కులాలకతీతంగా దీన్ని ప్రధాన ఉపాధి అవకాశంగా తీసుకున్న ఘనమైన చరిత్ర ఈ చేనేతరంగానికి ఉందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ధర్మవరం పట్టు అనేది దేశంలోనే ప్రసిద్ధి గాంచిందన్నారు. అటువంటి ధర్మవరం పట్టు రాష్ట్రంలోనే పేరు ప్రఖ్యాతలు గాంచిన టువంటివృత్తి కళాకారులకి నిలయమైనటువంటి మన ఉమ్మడి అనంతపురం జిల్లా అని పేర్కొన్నారు.ఏవైతే ప్రభుత్వాలు మన కంటి కులుకు చర్యగా ఉపన్యాసాలు చెప్పి చేనేత వర్గాన్ని మేము కాపడుతున్నాం. మా ప్రభుత్వమే చేనేత రంగాన్ని కాపాడ్డానికి ముందడుగుల్లో ఉందని చెబుతున్న ప్రభుత్వాలు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా చేనేత కార్మికుల సమస్యలను వినడంలో, పరిష్కరించడంలో విఫలమయ్యాయి అన్నారు. గతంలో ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తర్వాత ముఖ్యమంత్రులు వచ్చినప్పుడు ప్రభుత్వ ఉద్యోగులు తప్పనిసరిగా చేనేత వస్త్రాలు కొనితీరాలని సర్క్యులర్ ఇచ్చిన సందర్భాలు ఉన్నాయన్నారు. మాయమాటలు చెబుతున్నారని మండిపడ్డారు. ఖచ్చితంగా చేనేత కార్మికుల వృత్తిని కాపాడలేని దృక్పథం ప్రభుత్వంపై లేదన్నారు. మేము నిజమైన దేశభక్తులం అని చెప్పి అధికారంలోకి వచ్చిన మోదీ కాంగ్రెస్ సిపిఐ విదేశీ సాంప్రదాయాలు, సిద్ధాంతాలతో వచ్చాయని అన్నారు. ఇప్పటి వరకు ప్రజల్ని నానా హింస బాధలు పెట్టినారే తప్ప ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా బీజేపీ ప్రభుత్వం చేపట్టలేదు అన్నారు. 11 రకాల ఏవైతేచేనేత మగ్గాల మీదే నేయాలిఅని చెప్పి సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇస్తే అన్ని అమలు చేయలేని సిగ్గులేని ప్రధానమంత్రి రెండు జతలు బట్టలు ఉండాలని చెప్పడం ఏమైనా భావ్యమా అని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి చేనేత రంగం కన్వీనర్ ఎన్.శ్రీరాములు, వృ.కా.సం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డి, చేనేత రంగం సీనియర్ నాయకుడు నీలూరు లక్ష్మయ్య,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి వీకే కృష్ణుడు, సిపిఐ నగర సహాయ కార్యదర్శులు రమణయ్య, అల్లిపీర, అధిక సంఖ్యలో నేతన్నలు, చేనేత సంఘం నాయకులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో రాష్ట్రం తిరోగమనం

- చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రాభివృద్ధి
- మాజీ మంత్రి పరిటాల సునీత

విశాలాంధ్ర–రాప్తాడు: ఏపీకి వైఎస్ జగన్ అయిన నాలుగేళ్ళలో రాష్ట్రం తిరోగమనం బాట పట్టిందని, చంద్రబాబు సీఎం అయితేనే అన్ని రంగాల్లో అన్ని రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని రామగిరి మండలం మాదాపురం పంచాయతీ పరిధిలోని కొత్తగాదిగకుంట గ్రామంలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్తూ సంక్షేమ పథకాల లబ్ధి గురించి వివరించారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో ప్రజలు తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. 2019 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే కచ్చితంగా రాప్తాడు నియోజకవర్గంలో ప్రతి ఎకరా నీటితో తడిచేదన్నారు. వైసిపి పాలనలో ప్రాజెక్టులు ముందుకు సాగకపోవడంతో వ్యవసాయం రైతులకు భారంగా మారిందన్నారు. ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోలేని దుస్థితిలో ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం ఉందన్నారు. మరోసారి ఇలాంటి పాలన రాకుండా ప్రజలు చైతన్యంతో వ్యవహరించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రం ఉన్న పరిస్థితుల్లో చంద్రబాబు మాత్రమే కాపాడగలరని ఆమె అభిప్రాయపడ్డారు. రాప్తాడుతో పాటు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరబోతోందని.. వైసీపీకి ఇక మూడు నెలలు మాత్రమే గడువు ఉందన్నారు.

సభ్యులు లేవనెత్తిన సమస్యలను త్వరగా పరిష్కరించాలి

- అభివృద్ధి పనులు మంజూరు ఆలస్యం చేయరాదు..
- జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ
- ప్రాధాన్యత క్రమంలో బిల్లులు మంజూరు : కలెక్టర్

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను త్వరగా విచారణ చేసి పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, అనంతపురం, కదిరి, పెనుకొండ, రాప్తాడు ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, సిద్దారెడ్డి, మాలగుండ్ల శంకర నారాయణ, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్ పర్సన్ మీసాల రంగన్న, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, తదితరులు పాల్గొన్నారు. జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ సర్వసభ్య సమావేశంలో సభ్యులంతా ఏదైనా సమస్య ఉంటే రాతపూర్వకంగా అందించాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, దీని ద్వారా త్వరలోనే ఆయా మండలాల్లో అభివృద్ధి పనులు చేపట్టవచ్చన్నారు. ఆయా శాఖల అధికారులు సమావేశం జరిగిన ప్రతిసారి కొత్తగా రాసుకోవడం జరుగుతుందని, గతంలో అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపించారు అనేదానిపై సరైన సమాధానం సభ్యులకు తెలియజేయాలన్నారు. ఎలాంటి రెజ్యులేషన్ లేకుండా గతంలో మాదిరిగా అభివృద్ధి పనులు మంజూరు చేయాలని, ఈ విషయమై తీర్మానం చేస్తున్నా మన్నారు. జిల్లాలో పలుచోట్ల ప్రజలు కలిసి అనారోగ్యం భారిన పడుతున్నారని, ప్రజారోగ్యం అంటే అధికారులకు లెక్క లేకుండా పోయిందని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పలుచోట్ల ఫిల్టర్ బిడ్స్ ఎందుకు మార్చలేదని, టెండర్లు పిలవకపోతే నామినేషన్ పద్ధతిలో పనులు ఇవ్వాలని, ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఓ%ఉ%ఎమ్ పనులకు సంబంధించి ఎన్ని అగ్రిమెంట్లకు గడువు పెంచారు, అన్ని వివరాలు సభకి తెలపాలన్నారు. గతంలో సస్పెండ్ అయిన సీఈఓతో పలు అగ్రిమెంట్లకు గడవు పొడిగింపు చేశారని, చేసిన అగ్రిమెంట్లు రద్దు చేసి కొత్త అగ్రిమెంట్లు రెగ్యులర్ సీఈఓతో చేయాలని తీర్మానం చేస్తున్నామన్నారు. నిర్లక్ష్యం వహిస్తున్న ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని సరెండర్ చేయాలన్నారు. కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ ప్రాధాన్యత క్రమంలో పనులకు బిల్లులు మంజూరు చేస్తున్నామన్నారు. అదనపు నిధులు కావాలని ప్రభుత్వాన్ని అడిగామన్నారు. రహదారుల మరమ్మతులకు సంబంధించి చిన్న చిన్న మరమ్మత్తు పనులను వెంటనే చేయాలని ఆర్అండ్బి ఎస్ఈని ఆదేశించారు. సమావేశంలో ఉమ్మడి జిల్లాల సిపిఓలు అశోక్ కుమార్ రెడ్డి, విజయ్‌కుమార్, మెప్మా పీడీలు వేణుగోపాల్ రెడ్డి, నరసయ్య, పంచాయతీరాజ్ ఎస్ఈ భాగ్యరాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఇహషాన్ బాషా, హౌసింగ్, ఐసిడిఎస్ పీడీలు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా కార్మికులపై కేసులు నమోదుపై ఆగ్రహం

విశాలాంధ్ర– ఉరవకొండ: శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా కార్మికులపై పైపులు ధ్వంసం చేశా రని అక్రమ కేసులు నమోదు చేయడంపై బుధవారం సిపిఎం పార్టీ నాయకులతో పాటు కార్మికులు ఉరవకొండ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తమకు పెండింగ్ జీతాలు మంజూరు చేయాలని కోరుతూ జనవరి 1 నుంచి సమ్మెలో ఉన్నామని అయితే కనేకల్లు మండలం సొల్లాపురం గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధి భర్త తాగునీటిని వదలడంతో ప్రెజర్ కు పైపులు పగిలిపోయాయని అయితే ఆర్డబ్ల్యూఎస్ డీఈ తామే పైపులు ధ్వంసం చేసినట్లు 6 మందిపై ఉరవకొండ పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించడం ఎంతవరకు సబబు అని వారు ప్రశ్నించారు. పైపులు పగిలిపోవడానికి కారణమైన వారిపై తాము ఫిర్యాదు చేశామని బాధ్యులపై కేసులు నమోదు చేయకుండా తమపై ఎందుకు కేసులు నమోదు చేశారని ప్రశ్నించారు. వాస్తవాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మధుసూదన్ నాయుడు, రంగారెడ్డి, రాయదుర్గం, కళ్యాణ్ దుర్గం, శ్రీరామ్‌రెడ్డి తాగునీటి సరఫరా కార్మికులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి.. జేసీ

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: ఈనెల 26వ తేదీన నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఈనెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జెడ్పీ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, డీఆర్ఓ గాయత్రి దేవి, ఎఎస్పీ హనుమంతు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలకు సకాలంలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఆయా శాఖల అధికారులు వారి కేటాయించిన బాధ్యతలను సజావుగా నిర్వర్తించాలన్నారు. ప్రభుత్వ పథకాలు తెలియజేసేలా శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని, అతిధులకు కుర్చీల ఏర్పాటు, కార్యక్రమానికి వచ్చే వారికి తాగునీటి ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లను త్వరితగతిన చేపట్టాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో గ్రంధి వెంకటేష్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా. పాల్ రవికుమార్, ఐ అండ్ పీఆర్ డిఐపీఆర్ఓ గురుస్వామి శెట్టి, డీఆర్డిఏ పీడీ నరసింహారెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మి, డిఎస్ఓ శోభారాణి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగ రాజారావు, సమగ్ర శిక్ష ఏపీసీ వరప్రసాద్ పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి సమిష్టి కృషి చేయండి

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరులోని శ్రీ జనార్ధన వేంకటేశ్వరస్వామి ఆలయంలో నూతన ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి హాజరయ్యారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్‌గా వెంకటేశ్వరరెడ్డి, ధర్మకర్తలుగా కురాకుల సరోజమ్మ, చింతాలాంపల్లి శ్రీరాములు, రాజోల ఓబులపతి, రమావత్ దేవమ్మ, మంగళ లక్ష్మీదేవి, కురుబ కళావతి, ఎక్స్ అఫిషియో మెంబర్ గా ఆలయ అర్చకులు నరసింహమూర్తిల చేత దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రాణి, గ్రూపు టెంపుల్ ఈఓ అంగదాల కృష్ణయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ భక్తుల మనోభావాలకు అనుగుణంగా ధర్మకర్తల మండలి ముందుకు నడుస్తూ దేవాలయాన్ని అభివృద్ధి చెందేలా కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని రాష్ట్రంలో అనేక దేవాలయాలను పూర్వ వైభవం తీసుకువచ్చారని వెల్లడించారు. ఇంతకు ముందు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డిని ఘనంగా సన్మానించారు.

క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం ..

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మరియు ఆయన సోదరుడు శ్రీనివాసులు ఆశీస్సులతో క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రతి సంక్రాంతి పండగకు కూడా ఎస్సీ బాయ్స్‌కు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఉరవకొండ పట్టణానికి చెందిన టిడిపి కార్యకర్త పెద్దన్న తెలిపారు. బుధవారం ఉరవకొండలో క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు ఆయన బహుమతులను ప్రదానం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలను మరియు క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఈ టోర్నమెంట్లను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ టోర్నమెంటులో ఉరవకొండ పట్టణంలోని పదో వార్డుకు చెందిన ఎస్సీ కాలనీ జట్టు విన్నర్ గా నిలిచిందని,రన్నర్ గా అంబేద్కర్ కాలనీకి చెందిన జట్టు విజయం సాధించింది అన్నారు. గెలుపొందిన క్రీడా జట్లకు నగదు బహుమతితో పాటు మెమొంటో అందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మీనుగా శివ, ఎం ఓబులేసు, తొండ్లం చిరు, ఎం.అశోక్, ఎర్రిస్వామి, ఎం.రూపేష్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై

రెండు రోజులు శిక్షణా తరగతులు

ఉరవ కొండ ఎంపీడీవో అమృత రాజు

విశాలాంధ్ర–ఉరవకొండ: గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై ఈనెల 18,19 తేదీలలో ఉరవకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఉరవ కొండ ఎంపీడీవో అమృత రాజు తెలిపారు. బుధవారం ఉరవకొం డలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండు రోజులపాటు జరిగే శిక్షణ తరగతులకు మండల పరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, మండల స్థాయి అధికారులు హాజరుకావాలని ఆయన తెలిపారు. ఉదయం 10:00 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతాయి అన్నారు.

వైద్య శిబిరాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ మేఘ స్వరూప్ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం నగరంలో బుడ్డప్పనగర్‌లో జరుగుతున్న వైద్య శిబిరాన్ని కమిషనర్ పరిశీలించారు. ఓపీ సేవలు ఎంత మంది వినియోగించుకున్నారు, ఎంతమందిని జిల్లా, నెట్ వర్క్ ఆస్పత్రులకు రెఫర్ చేశారని సంబంధిత వైద్యులను ఆరా తీశారు. నగరంలో వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాల పై అరా తీశారు. నగరంలో మొత్తం 10 పట్టణ ఆరోగ్య కేంద్రలున్నాయని, నూతనంగా 6 కొత్త వాటిని ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో అందిస్తున్న సేవలపై డీఐఓ డాక్టర్ యుగంధర్, అదనపు కమిషనర్ రమణా రెడ్డి లు కమిషనర్ కు వివరించారు. శిబిరాలకు వచ్చేవారికి స్క్రీనింగ్ పక్కగా చేపట్టాలని వైద్యులను ఆదేశించారు.

డాక్టర్ ఆరేపల్లి శ్రీదేవి సేవలు అభినందనీయం

మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: ప్రభుత్వ మెడికల్ కళాశాల అనంతపురం సామాజిక వైద్యశాస్త్ర ప్రధాన విభాగాధిపతి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఆరేపల్లి శ్రీదేవి అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సి పాల్‌గా పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలకు ప్రమోషన్ పొంది వెళ్తుండటంతో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు ఆధ్వర్యంలో అభినందన సత్కార సభ ఎస్ఎంసీ కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ మాణిక్య రావు మాట్లాడుతూ డాక్టర్ ఆరేపల్లి శ్రీదేవి సేవలు, అనంత వైద్య కళాశాలకు వైస్ ప్రిన్సిపాల్‌గా, ఏడు నెలలపాటు ప్రిన్సి పాల్‌గా చాలా సమర్థవంతంగా తన బాధ్యతలను త్రికరణ శుద్ధితో నిర్వర్తించారని, అందరితో కలిసిపోయి సమిష్టి కృషితో తను ఈ కళాశాలను అభివృద్ధి పరచడంలో తన ముద్ర వేసుకున్నారు అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు, వైస్ ప్రిన్సిపాల్ లు డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ షారోన్ సోనియా, డాక్టర్ శ్యాం ప్రసాద్, వైద్య కళాశాల ప్రొఫెసర్‌లు, ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆర్.ఎం.ఓలు, ఇతర డాక్టర్లు ఘనంగా సత్కరించారు. శ్రీదేవి మాట్లాడుతూ రెండేళ్లుగా ఈ కళాశాలలో ఎన్నో మంచి మధుర జ్ఞాపకాలను ఇచ్చారని, పులివెందుల వైద్య కళాశాలను ప్రగతి ప్రధాన నడిపించడానికి అనంత వైద్య కళాశాలలో పనిచేసిన అనుభవం, ఇక్కడి డాక్టర్ల అద్భుత మైన పనితీరు, వైద్య విద్యార్థుల ప్రేమ అనంతమైనదన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు డాక్టర్ శంషాద్ బేగం, డాక్టర్ సంధ్య, డాక్టర్ సుచిత్ర శౌరి, డాక్టర్ సరళ, డాక్టర్ దుర్గ, డాక్టర్ శంకర్, డాక్టర్ తెలుగు మధుసూదన్, డాక్టర్ వాల్మీకి శ్రీనివాస్, డాక్టర్ నీహారిక, డాక్టర్ సుభాష్ చంద్రబోస్, డాక్టర్ సుమన గోపీచంద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు పాల్గొన్నారు.

టీడీపీతోనే అందరికీ సమన్యాయం

- మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

విశాలాంధ్ర–అనంతపురం రూరల్: లౌకిక వాద ప్రజాస్వామ్య దేశంలో టీడీపీలో అందరికీ సమన్యాయం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని లక్ష్మీ నగర్‌కు చెందిన 200 మంది ముస్లిం, మైనారిటీ కుటుంబాలు టీడీపీలోకి చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో అందరికీ సమచిత న్యాయం కల్పిస్తామని, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని పార్టీలో చేరిన వారికి పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో నారా చంద్రబాబును సీఎం చేసుకుంటేనే అప్పుడే రాష్ట్రంతో పాటు అనంతపురం అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో నిరుపేదలకు ఇంటి పట్టాలు

ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర–రాప్తాడు: అనంతపురం రూరల్, ఆత్మకూరు, రాప్తాడు మండలాల్లో అర్హులైన నిరుపేదలకు త్వరలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు.. బుధవారం అనంతపురంలో మూడు మండలాల తహశీల్దార్లు, హౌసింగ్, విద్యుత్తు అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి గతంలోనే సంబంధిత అధికారులకు ఆదేశించగా సచివాలయాల వారిగా ఆ సమస్యలు ఏ మేరకు పరిష్కారమయ్యాయో అడిగి తెలుసుకున్నారు. పట్టాల విషయంలో ఏమాత్రం అలసత్వం చేయొద్దన్నారు. ఎక్కడైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానన్నారు. గ్రామాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ సరఫరాలో సమస్యలు ఉండకూడదన్నారు. అవసరమైన ప్రాంతాల్లో ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి స్తంభాలు మార్చే షిఫ్టింగ్ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, HAKIM PEER SHANWAJ S/O HAKIM ABDUL JABBAR D.NO.10/172 KALUVA GADDA STREET, PAMIDI-515775, ANANTAPUR (DIST) ANDHRA PRADESH.

CHANGING MY FATHER NAME ABDUL JABBAR (OLD NAME) TO HAKIM ABDUL JABBAR (NEW NAME). HENCEFORTH

HIS NAME CALLED AS HAKIM ABDUL JABBAR FOR ALL PURPOSES.

CHANGE OF NAME

I, HAKIM PEER SHANWAJ S/O HAKIM ABDUL JABBAR D.NO.10/172 KALUVA GADDA STREET, PAMIDI-515775, ANANTAPUR (DIST) ANDHRA PRADESH.

CHANGING MY MOTHER NAME HAKIM SHAKILA (OLD NAME) TO HAKIM SHAKEELA (NEW NAME). HENCEFORTH,

HER NAME CALLED AS HAKIM SHAKEELA FOR ALL PURPOSES.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 18, జనవరి 2024

సామాజిక సమతా సంకల్పంలో వివిధ కార్యక్రమాల నిర్వహణ

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : సామాజిక సమతా సంకల్పంలో భాగంగా జిల్లాలో ఈనెల 18వ తేదీన వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జన్ భాగిదరి కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 18వ తేదీన గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించే మారథాన్, మానవహారాలు, రక్తదాన శిబిరాలు, ఫోటో ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాలు, జిల్లా సమావేశం కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 19వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విజయవాడలోని స్వరాజ్ మైదాన్ లో 125 అడుగుల డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారన్నారు. ఇందులో భాగంగా ఈనెల 9వ తేదీ నుంచి 19వ తేదీ వరకు జిల్లాలో వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుండగా, అందులో భాగంగా ఇప్పటివరకు జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో సిటిజెన్ల రిజిస్ట్రేషన్, డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేయడం, సోషల్ అవేర్‌నెస్ క్యాంపులు మరియు ఫ్లెక్సీ బోర్డుపై సంతకాలు చేయడం, ఈనెల 17వ తేదీన డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు సుందరీకరణ మరియు పూలమాల వేయడం లాంటి కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈనెల 18వ తేదీన గురువారం ఉదయం 7 గంటలకు అనంతపురం నగరంలోని టవర్ క్లాక్ నుంచి డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు మారథాన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు అన్ని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో మానవహారాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నగరంలోని ఎస్.ఎస్.బి.ఎన్ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెవెన్యూ భవనంలో జిల్లా స్థాయి ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు (డా. బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రపై సాంప్రదాయ సంగీతం నృత్యం, పద్య పఠనం, పెయింటింగ్ ప్రదర్శనలు, డాక్యుమెంటరీ మరియు లఘు చిత్రాల ప్రదర్శన) నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే 10 గంటల నుంచి రెవెన్యూ భవనంలోనే మధ్యాహ్నం 01:30 గంటల వరకు డా.బి.ఆర్ అంబేద్కర్ పై జిల్లా సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమానికి సామాజిక న్యాయం మరియు సంస్కరణల రంగాలలో పనిచేస్తున్న ముఖ్య విద్యావేత్తలు, వ్యక్తులు, ప్రతినిధులు మరియు ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, ప్రజలు పాల్గొనాలన్నారు. 19వ తేదీన 125 అడుగుల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారని, ఈ కార్యక్రమాన్ని అనంతపురం కలెక్టర్ లోని రెవెన్యూ భవనంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

రాజహంస శ్రీనివాస్ కు టీడీపీ ఎంపీ టికెట్ ఇవ్వాలి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: అనంతపురం పార్లమెంటు టికెట్ తెలుగుదేశం పార్టీ తరఫున రాజహంస శ్రీనివాస్ కి కేటాయించాలని తెలుగుదేశం పార్టీ రాయదుర్గం నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాతింటి వన్నూరుస్వామి డిమాండ్ చేశారు. బుధవారం బొమ్మనహాళ్ ని స్థానిక విలేకరులు ఆయన మాట్లాడుతూ కురుబలు అనంతపురం పార్లమెంటు పరిధిలో అత్యధికంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీతో అనుకూలంగా ఉన్నారని ఈ సందర్భంగా రాజహంస శ్రీనివాస్ కు తెలుగుదేశం తరపున టికెట్ ఇస్తే అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు.

రాజహంస శ్రీనివాస్ అందరితో ఐక్యమత్యంగా ఉన్నారని తెలుగుదేశం అధిష్టానం రాజహంస శ్రీనివాస్ అవకాశం ఇవ్వాలని కోరారు.

జేఎన్టీయూ నిత్య విద్యార్థిగా.. ప్రగతి వికాసం

విశాలాంధ్ర - జెఎన్టియు ఎ : జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల అనంతపురంలో విద్యాభ్యాసం పూర్తిచేసి బుధవారం ఉపకులపతి ఆచార్య జింక రంగ జనార్ధన్ పదవి విరమణ చేస్తున్న నేపథ్యంలో నిత్య విద్యార్థిగా విశ్వవిద్యాలయ ప్రగతికి వికాసానికి నిరంతరం చేయూతను ఇస్తానని పేర్కొన్నారు. పదవి విరమణ చేస్తున్న వీసీ ఆచార్య జింక రంగ జనార్ధన్ ను రెక్టర్ ఆచార్య విజయ్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్, అధ్యాపక బృందం, బోధ నేతర, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పుష్పగుచ్చం అందజేసి, సెలవా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వీసి మాట్లాడుతూ..అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల 75 సంవత్సరాల వార్షిక కోత్సవాన్ని తన పదవి కాలంలో చేయడం ఈ కళాశాల విద్యార్థిగా గొప్ప అనుభూతిని ఇచ్చిందన్నారు. ఎన్.బి.ఎ, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ , పరిపాలన భవనం, విద్యార్థుల వసతి గృహాలు నిర్మాణాలు మొదలగు విశ్వవిద్యాలయ అనంత కీర్తి ఇనుమడింప చేశానని అన్నారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ

విశాలాంధ్ర - గోరంట్ల : గోరంట్ల పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో 2024-25 గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక పై మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపసర్పంచ్ లు, సచివాలయ ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రమీల మూర్తి, జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, ఈవోఆర్డి సుధాకర్, ఏపీఓ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా గ్రామపంచాయతీలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనులు తదితర వాటిపై పూర్తిస్థాయిలో ప్రణాళికను సిద్ధం చేసి ఇవ్వాలని తెలిపారు. అభివృద్ధి ప్రణాళికను ఎలా తయారు చేయాలి తదితర వాటిపైపూర్తిస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

యాచకులకు అన్నం పొట్లాలు అందజేస్తున్న శ్రీరామ్ ఫౌండేషన్

విశాలాంధ్ర - రాయదుర్గం : పట్టణంలోని మంజునాథ్ మెడికల్స్ నరేష్ కుమార్తె కీర్తన జన్మదినం సందర్భంగా శ్రీరామ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణంలోని యాచకులకు అన్నం పొట్లాలు బుధవారం అందించారు. అనంతరం టీం సభ్యులు మాట్లాడుతూ శ్రీ కీర్తన పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మన ఇళ్లలో పుట్టినరోజు సంబరాలు నిర్వహించుకోవడంకంటే ఆకలితో అలమటిస్తున్న వారి కడుపు నింపాలనే గొప్ప ఆలోచనతో మమ్మల్ని సంప్రదించడం చాలా సంతోషంగా వుందన్నారు. ఇలా మన శుభదినాలు, జ్ఞాపకార్థాలు ఏ ఇతర సందర్భం కానీ ఒక్కపూట అన్నం కోసం ఎదురు చూస్తున్న వారి జరుపుకోవడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం అనూష, అంజి, శ్రీ చందన, శ్రీ కీర్తన, శ్రీలేఖ, ఉమాదేవి, నరేష్, సాయి, రాఘవేంద్ర, దీక్షిత్, జయకృత్ సాయి, దగ్గడ్స్ ఫర్ సేవ ట్రస్ట్ ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు , బెడ్లు పంపిణీ

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారము విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి గంగులకుంట కేశవర్ధన్ రెడ్డి రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు, యువ నాయకుడు కేతిరెడ్డి సాయి ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగ ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు,యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

రైతులకు ఉచిత సేఫ్టీ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-ఉరవకొండ: భారత్ సర్టిస్ అగ్రి సైన్స్ లిమిటెడ్ సహకారంతో జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం వజ్రకరూరు మండలం చాబాల గ్రామ ఆదర్శ రైతు ధనుంజయ, వన్నూరు స్వామి, ఉండ బండ గ్రామ ఆదర్శ రైతు సురేష్ కు రక్షణ కవచ కిట్లను జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు అందజేశారు. ఓబులేసు మాట్లాడుతూ పంటలకు పురుగు మందుల పిచికారీ సమయంలో రైతులకు సరైన అవగాహన లేకపోవటంతో కొన్ని సందర్భాలలో ప్రమాదం తెచ్చుకుంటున్నారని పేర్కొన్నారు. మందు పిచికారి చేసే సమయంలో రక్షణగా దుస్తులు, చేతికి గ్లౌజులు, ముక్కుకి, కళ్ళకు, రక్షణగా కవచాలు ధరించాలని తెలిపారు. పిచికారీ చేసిన వెంటనే సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి ధరించిన దుస్తులను, కవచాలను, ఉతికి ఆరబెట్టాలన్నారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు, గాలి వేగంగా విస్తున్నప్పుడు, మంచు కలిగిన వాతావరణం ఉన్నప్పుడు,వర్షం కురిసే ముందుఎలాంటి మందులు పంటలపై పిచికారి చేయరాదని తెలిపారు.

19 నుండి రైతు విజయ సంకల్ప పాదయాత్ర

విశాలాంధ్ర - పుట్టపర్తి : డాక్టర్ వైయస్సార్ రైతు విజయ సంకల్ప పాదయాత్ర ఈనెల 19 నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పాదయాత్ర చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి పాదయాత్ర రూట్ మ్యాప్ ఒక ప్రకటనలో విడుదల చేశారు. ఈ పాదయాత్ర లో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి పాల్గొని నల్లగొండ రిజర్వాయర్ వద్ద పైలాన్ని ఆవిష్కరించి మంత్రి ప్రారంభిస్తారు అన్నారు. నల్లమాడ మండలంలో దేవర గుళ్ళు వద్ద భూమి పూజ చేసి ప్రారంభిస్తారు అన్నారు. ప్రధానంగా 193 చెరువు నింపడానికి ప్రభుత్వం 864 కోట్లు మంజూరు చేసి జీవో విడుదల చేసిన నేపథ్యంలో ఈ విజయ సంకల్పయాత్ర కొనసాగుతుందని ఆ ప్రకటనలో తెలిపారు. 19న నల్లమాడ మండలం యనమల వారి పల్లి కోటర్స్ నుంచి ఈ పాదయాత్ర ఎమ్మెల్యే ప్రారంభించనున్నారు. రెండవ రోజు నల్లమాడ మండలం కురుమల నుంచి పాదయాత్ర మొదలుపెడతారు. అదేరోజు ఓడిసి మండల కేంద్రానికి చేరుకుంటారు. అక్కడి నుంచి దోన్ని కోట కు చేరుకొని మధ్యాహ్నం ఒంటిగంటకు ఆమడగూరు మండలంలోని వెంకటనారాయణ పల్లి క్రాస్ వద్దకు చేరుకుంటారు. మూడవరోజు మండల కేంద్రమైన అమడగూరుకు చేరుకుంటారు. నాల్గవ రోజు 22న ఆమడగూరు నుంచి పాదయాత్ర కొనసాగిస్తూ అదే రోజు ఓడి చెరువుకు చేరుకుంటారు. ఐదవ రోజు ఓడిసి మండల కేంద్రంలోని గ్రామాల మీదుగా పుట్టపర్తి గ్రామీణ ప్రాంతాలకు చేరుకుంటారు. ఆరవ రోజు పెడపల్లి నుంచి ప్రారంభించి కొత్త నిడుమామిడి కి చేరుకుంటారు. ఏడవ రోజు అక్కడ నుంచి పాదయాత్ర ప్రారంభిస్తూ కొత్తచెరువు మండలంలోని తలమార్లకు చేరుకుంటారన్నారు. 8వ రోజు కొత్తచెరువు మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించి మండల కేంద్రమైన కొత్తచెరువుకు చేరుకుని అక్కడి నుంచి బుక్కపట్నం జానకంపల్లి కర్ణాటక నాగయ్య పల్లికి చేరుకుంటారన్నారు. తొమ్మిదవ రోజు వీర చిన్నయ్య గారి పల్లి నుంచి వెంగళమ్మ చెరువు చెర్లోపల్లి కి చేరుకుంటారన్నారు. దీంతో పాదయాత్ర ముగుస్తుందన్నారు. చెర్లోపల్లి లో భారీ బహిరంగ సభతో ఈ యాత్ర ముగుస్తుందన్నారు. మొత్తం నియోజకవర్గంలో 163.1 కిలోమీటర్లు ఈ పాదయాత్ర సాగుతుంది. మొత్తం 13 గ్రామాల మీదుగా ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు.

జెసి యువ చైతన్య రథయాత్రకు సంఘీభావం

విశాలాంధ్ర-యాడికి: తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ నుండి 30వ తేదీ వరకు పెద్దవడుగూరు మండలంలో నిర్వహించు యువ చైతన్య రథయాత్రకు యాడికి మండల టిడిపి నాయకులు సంఘీభావం తెలియజేశారు. వేములపాడు బస్టాండ్ వద్ద యాడికి మండల టిడిపి నాయకులు చైతన్య యాత్రలో పాల్గొంటున్న జెసి వెంట మిడుతూరు వరకు రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ వైసిపి అసమర్థ పాలన వల్ల ప్రజలు విసిగిపోయారని వచ్చే ఎన్నికల్లో జేసీ అస్మిత్ రెడ్డి విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, పరిమి చరణ్, నాగ ముని రెడ్డి, దడియాల ఆది, రామచంద్రారెడ్డి , త్రినాథ్ రెడ్డి , రవి కుమార్ రెడ్డి, చలమారెడ్డి, రాజమోహన్ రెడ్డి, మోపిరెడ్డి, సరభారెడ్డి, తాంద్ర విక్రమ్, అనిత, ఈశ్వరమ్మ, అరుణ, రాజశేఖర్ , రాజారెడ్డి, దివాకర్ రెడ్డి, కులశేఖర్ ,నగరూరు నరసిం హులు, రాము నాయక్, జయ నాయక్, నరసింహ చౌదరి, గంగరాజు, రాజా, రామాంజనే యులు, నారాయణస్వామి, ఆదినారాయణ, చంద్ర, సుభాన్, నీలకంఠ రెడ్డి, బాలచంద్ర, రాజు, మురళి, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నాటు సారా తయారీ స్థావరంపై పోలీసుల దాడులు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు బుధవారం యాడికి యూ పి ఎస్ పోలీసులు లక్ష్మంపల్లి గ్రామ పరిసరా లలోని అటవీ ప్రాంతంలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. సి.ఐ నాగా ర్జునరెడ్డి ఆధ్వర్యంలో పోలీ సులు నాటు సారా తయారీ స్థావరంపై దాడులు నిర్వ హించారు. ఒకర్ని అరెస్టు చేశారు. 1000 లీటర్ల సారా ఊట ధ్వంసం చేసి 20 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు.

పీసీసీ అధ్యక్ష పదవి పట్ల హర్షం

విశాలాంధ్ర-కొత్తచెరువు: దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి, తనయురాలు వైయస్ షర్మిలకు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని ఇవ్వడం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ బెల్లం నజీర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశాడు. ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్‌కి పూర్వవైభవం తీసుకురావడం జరుగుతుం దన్నారు. ఈనెల 20వ తేదీ బాధ్యతలు చేపడుతున్నందున పలువురు పార్టీని వదిలిన నాయకుడు కూడా చేరడానికి సిద్ధమవుతున్నారన్నారు. రాబోయే ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్, మారాల ఓబులేసు ,తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా స్థావరాలపై పోలీసుల దాడులు

విశాలాంధ్ర-యాడికి : తాడపత్రి డీఎస్పీ గంగయ్య ఆదేశాల మేరకు యాడికి సీఐ నాగార్జున రెడ్డి తన సిబ్బందితో యాడికి మండల పరిధిలోని చందన లక్షుంపల్లి గ్రామ పొలాలలో కరటికొండ సాంబశివుడు అనే ముద్దాయి నాటసారా తయారు చేయుచుండగా దాడులు జరిపి అతనిని అరెస్టు చేసి దాదాపు 1,000 లీటర్ల నాటు సారు ఊటను ధ్వంసం చేసి, 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు, అతనిపై గతంలో కూడా పలు కేసులు నమోదయినట్లు తెలిపారు. సారా తయారు చేసిన, విక్రయించిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సారా తయారు చేస్తున్నట్లు ఎవరైనా గమనించిన వెంటనే తమకు సమాచారం అందించాలని తెలిపారు, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ దాడుల్లో ఏఎస్ఐ రామాంజనేయులు, వెంకటేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ...ఇద్దరికీ తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - గోరంట్ల : రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఇరువురు తీవ్రంగా గాయపడిన సంఘటన గోరంట్ల పట్టణంలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల మేరకు గోరంట్ల కదిరి రోడ్డు లోని పెట్రోల్ బంకు సమీపంలో కమ్మవారి పల్లి గ్రామానికి చెందిన నారాయణప్ప శ్యామలమ్మ అను ఇరువురు ద్విచక్ర వాహనంలో రోడ్డు దాటుతుండగా కళ్యాణ్ అను వ్యక్తి వెనుక వైపు నుండి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఇరువురు కింద పడగా కాలు విరిగి గాయపడినరని గోరంట్ల లో ప్రథమ చికిత్సలు అనంతరం మెరుగని వైద్యం కోసం 108 వాహనంలో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.19 నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే దుద్దుకుంట పర్యటన

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - పామిడి : లారీ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు, పోలీసులు తెలిపిన మేరకు.పామిడి మండలం జి కొట్టాల గ్రామానికి చెందిన కల్లమడి పెద్ద తిరుపాలు (60) గుత్తి మండలంలోని మాముడూరు గ్రామానికి తన బంధువుల్ని ను పలకరించేందుకు బుధవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. తిరుగు ప్రయాణమై తన సొంత గ్రామానికి వస్తుండగా పామిడి ఎంపీడీవో కార్యాలయం వద్దకు చేరుకోగానే వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన లారీ ఢీకొంది. ఘటనలో తీవ్రంగా గాయపడిన కల్లుమడి పెద్ద తిరుపాలు అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ వాహనంతో సహా ఉడాయించాడు ఎగువపల్లి గ్రామం వద్ద లారీని పట్టుకున్నారు. సమాచారం అందుకున్న పోలీస్ సిబ్బంది అక్క డకు చేరుకుని పరిశీలించి, కేసు నమోదు చేశారు.

మంత్రి ఉషశ్రీ కి అడుగడుగున ప్రజలు నీరాజనాలు

విశాలాంధ్ర - రొద్దం : మండల పరిధిలోని పలు గ్రామాలలో బుధవారం పెనుకొండ ఇన్చార్జ్, మంత్రి ఉషశ్రీ చరణ్ ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని కందుకూర్లపల్లి, చిన్నకోడపల్లి ,చోలేమర్రి, నల్లూరు, కల్లుకుంట, పాత గోబ్బరంపల్లి , కొత్త గోబ్బరంపల్లి సానిపల్లి గ్రామాలలో పర్యటించారు. నెల్లూరు గ్రామం నందు వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సాని పల్లి గ్రామం నందు వైఎస్ఆర్సిపి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ చంద్రబాబు తన దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్, తోక పార్టీలతో జత కట్టినా జగనన్న ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరు. వైఎస్ జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావడం తధ్యం. పెనుకొండ నియోజకవర్గ ప్రజలు తనను ఆదరిస్తున్న తీరు జగనన్న సంక్షేమ పాలనకు నిదర్శనమని, సంక్షేమ కార్యక్రమాలు మరియు అవినీతి లేని పరిపాలన జగనన్నకు ఓట్లు కురిపిస్తాయని, అలాగే ప్రజలు మద్దతు వైఎస్ఆర్సిపికే ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్, జెడ్పిటిసి పద్మ ఆ క్కుల ప్ప, సర్పంచులు రూప, పరమేష్, నాయకులు సుధాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శంకర్ రెడ్డి, నారాయణరెడ్డి, బి నారాయణ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దేవాలయానికి లక్ష రూపాయలు విరాళం

విశాలాంధ్ర-కనేకల్లు: కీర్తిశేషులు కనుముక్కల విక్రమసింహారెడ్డి జ్ఞాపకార్థం వారి తల్లి సరళమ్మ శ్రీ అయ్యప్ప స్వామి అన్నదాన సమితి సభ్యులు కార్యదర్శి రాపా ప్రకాష్, కోశాధికారి బూదుగుమ్మ గోపాల్, కమిటీ అధ్యక్షులు తిమ్మాలాపురం నాగభూషణంకు బుధవారం రూ.1,05,116 రూపాయలు విరాళం తమ స్వగృహం నందు అందించారు. ఈ సందర్భంగా అన్నదాన సమితి ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్ మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయమునకు విక్రమసింహారెడ్డి గతంలో అధ్యక్షులుగా పనిచేశారు అన్నారు. ఆయన సంకల్పంతోనే 2017 సంవత్సరంలో శ్రీ అయ్యప్ప స్వామి అన్నదాన సమితి ఏర్పాటు చేసి ప్రతి ఏటా డిసెంబరు ఒకటో తేదీ నుండి జనవరి 10వ తేదీ వరకు యొక్క 41 రోజులపాటు అన్నదానం జరుపుతున్నామంటే ఆనాడు విక్రమసింహారెడ్డి తీసుకున్న నిర్ణయాలే అన్నారు. ఆయన మా మధ్య లేకపోయినా ఆయన చూపిన బాటలోనే నడుస్తూ ముందుకు సాగుతామన్నారు. అన్నదాన సమితి భోజనశాల లేనందున భోజనశాల నిర్మాణం కొరకు విక్రమ్ సింహారెడ్డి జ్ఞాపకార్థం వారి తల్లి ఈ భారీ విరాళాన్ని వారి కుటుంబ సభ్యులు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కీర్తిశేషులు విక్రమ్ సింహరెడ్డి సతీమణి వాణి, వీరి కుమారులు హర్షవర్ధన్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

చేనేత కార్మిక సంఘ జిల్లా మహాసభలు వాయిదా

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రంలో ఈనెల 17వ తేదీన జరగవలసిన ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక జిల్లా మహాసభలు ఫిబ్రవరి 9వ తేదీకి వాయిదా వేసినట్లు బుధవారం చేనేత మండల గౌరవ అధ్యక్షులు బాలస్వామి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఈ నెల 17వ తేదీ జరగవలసిన ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం మహాసభను అని వారిక కారణాలవల్ల వాయిదా వేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు వడ్డీ వెంకటేష్, ఆంజనేయులు, కుమ్మర కొండప్ప, సోము తదితరులు పాల్గొన్నారు.

దళితుల జోలికొస్తే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తే లేదు

విశాలాంధ్ర - రాయదుర్గం రూరల్ : ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు హరిగోపాల్ మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో బుధవారం రాయదుర్గం పట్టణం ఆర్ అండ్ బి అతిథి గృహం నందు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొన్నటి రోజు గుమ్మగట్ట మండలం బేలోడు గ్రామంలో దళిత నాయకు బేలోడు రామంజినేయులు పైన ,అతని కుటుంబ సభ్యుల పైన కట్టెలు, రాళ్లతో గాయాలు అయ్యే విధంగా దాడి చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. దాడికి పాల్పడిన వారి పైన ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.పెన్నప్ప మాదిగ, రాయదుర్గం నియోజకవర్గం అధ్యక్షులు కలేకుర్తి వన్నూరు స్వామి ,నియోజకవర్గ ఉపాధ్యక్షులు కొత్తపల్లి గోవిందు, రాయదుర్గం మండల అధ్యక్షుడు కొండాపూర్ వన్నూరు స్వామి, రాయదుర్గం పట్టణ ప్రధాన కార్యదర్శి యేసుఫ్ ,సీనియర్ నాయకులు బొమ్మక్కపల్లి తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

లారీ డ్రైవర్లు ధర్నా వినతి పత్రం సమర్పణ

విశాలాంధ్ర - హిందూపురం: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన దుర్మార్గమైనటువంటి చట్టానికి వ్యతిరేకంగా బుధవారం అంబేద్కర్ సర్కిల్ నందు హాజరై ధర్నా నిర్వహించి, తదుపరి మండల తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో లారీ వర్కర్ల ప్రెసిడెంట్ శివ, సిపిఐ పార్టీ నేత వినోద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలాజీ మనోహర్, అమానుల్లా , జమీల్ రామాంజనేయులు తిరుపాల్, పేరిస్వామి తదితరులు పాల్గొని, ఆ చీకటి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల దేశంలోని అన్ని వాహన సంఘాలు ఏకమై అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేసి, భారత దేశంలోని రవాణా నిలిపివేసి దేశాన్ని దిగ్బంధం చేస్తామని ప్రధాని మోడీకి హెచ్చరించడమైనది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో లారీ వర్కర్లు పాల్గొన్నారు.